


# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం




సంపుటి : 3 | సంచిక : 319 | జులై 17 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-




**మన దునియా,హనుమకొండ జిల్లా:జులై 15**

ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం ఇసుక ర్యాంపులో లోడింగ్ ఛార్జీల పేరుతో ఒక్కో లోడుకు రూ.2,500 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ వసూళ్లు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలకు అనుగుణంగానే జరుగుతున్నాయా, లేక అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.స్థానికుల కథనం ప్రకారం, ఇసుక కోసం వచ్చే రైతులు, ట్రాక్టర్ యజమానులు, చిన్న కాంట్రాక్టర్లు భారీ లోడింగ్ ఛార్జీల భారం మోయాల్సి వస్తోందని చెబుతున్నారు. కొందరు వసూలు చేస్తున్న మొత్తాలకు అధికారిక రసీదులు ఇవ్వడం లేదని కూడా ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో పలు సందేహాలు తలెత్తుతున్నాయి. లోడింగ్

(మిగతా 2వ పేజీలో..)

## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు కేబినెట్ సమావేశం!

**మన దునియా,హైదరాబాద్:జులై 15**

తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమా వేశానికి ముహూర్తం ఖరారైంది. రేపు 17 తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్ష తన సచివాలయంలో కేబినెట్ అత్యవసర సమావేశం జరగనుంది..రాష్ట్రంలోని పలు కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయాల పెంపునకు సంబంధించిన ప్రతి పాదనలపై ఈ సమా వేశంలో చర్చించి నిర్ణయం తీసుకోను న్నారు. దీంతోపాటు రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టబోయే బిల్లులపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు

(మిగతా 2వ పేజీలో..)



## వైభవంగా గోల్కొండ బోనాల జాతర ప్రారంభం.. బోనం ఎత్తిన కొండా సురేఖ



**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కొండా సురేఖ, పొన్నం**

**ఆలయ కమిటీకి రూ. 11 లక్షల చెక్కు అందజేత**

**భక్తి పారవశ్యంతో ఊగిపోతున్న లంగర్ హౌస్ పరిసరాలు**

భాగ్యనగర సంస్కృతికి నిలువుటద్దంగా నిలిచే చారిత్రాత్మక గోల్కొండ కోటలో ఆషాఢ మాస బోనాల జాతర అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక

(మిగతా 2వ పేజీలో..)

## పంద్రాగస్టుకు విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు!

**మన దునియా,వనపర్తి జిల్లా:జూన్ 16**

తెలంగాణ రాష్ట్రం లోని 27.50 లక్షల మంది విద్యార్థులకు 15 ఆగస్టు లోగా తొమ్మిది రకాల వస్తువులతో కూడిన ఎడ్యుకేషన్ కిట్లను అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటిం చారు. చదువుకుంటే వారి జీవితాలలో వెలుగు లు నింపుతుందని, చదువే భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తుంది, చదువే తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం నింపుతుంది కాబట్టి ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లాలోని కొత్తకోటలోబుధవారం సాయంత్రం ప్రభుత్వ బాలికల హై స్కూల్ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో..)



## సొంత పార్టీ నేతపై వేటు.. అవినీతికి పాల్పడే మంత్రులు, ఉద్యోగులకు సీఎం విజయ్ వార్నింగ్

**తన ప్రభుత్వంలో లంచాలకు, అవినీతికి తావు లేదన్న విజయ్**

**ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని వెల్లడి**

**అవినీతికి పాల్పడేవారికి రెండో ఛాన్స్ ఉండదని స్పష్టీకరణ**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పాలనా దృక్పథం ఏంటో మరోసారి చూపించారు. అవినీతి, అధికార దుర్వినియోగంపై తన మంత్రులకు,

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు కేబినెట్ సమావేశం!

(మొదటి పేజీ తరువాయి)



తెలుస్తుంది..రాష్ట్రంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులపై ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు ముఖ్యంగా కొన్ని ప్రాజెక్టుల రీ-ఎస్టి మేషన్స్ ప్రతిపాద నలకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. పాలనా సంస్కరణ ల్లో భాగంగా తెలంగా ణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేయ బోతోంది. రాబోయే అసెంబ్లీ సభలో సరికొత్త 'మున్సిపల్ చట్టాన్ని' ప్రవేశపెట్టేం దుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ నూతన మున్సిప ల్ చట్టం ముసాయి దాపై కేబినెట్‌లో విస్తృతంగా చర్చించి, దీనికి మంత్రివర్గ ఆమోద ముద్ర వేసే ఛాన్స్ ఉంది. ఈ కీలక మార్పులతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు ఇతర అభివృద్ధి సంక్షే మ పథకాలపై కేబినె ట్ కీలక నిర్ణయాలు తీసుకోనుంది.

## పంద్రాగస్టుకు విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు!

(మొదటి పేజీ తరువాయి)



విద్యార్థు లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ భవిష్యత్తు తరగతి గదిలోనే ని ర్మాణం అవుతుందని తను నమ్ముతున్నా నని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఉద్దేశం తోనే రెవెన్యూ, ఐటి, ఫైనాన్స్, ఇరిగేషన్ వంటి కీలకమైన శాఖలు ఉన్నప్పటికీ విద్యాశాఖను ముఖ్య మంత్రిగా తన దగ్గర ఉంచుకున్నానని తెలిపారు. మలిదశ ఉద్యమం లో ఉస్మానియా, కాకతీయ విద్యార్థు లు ఉద్యమ బాట పట్టడం వల్ల ఇషాన్ రెడ్డి, శ్రీకాంతాచారి, యాదయ్య, పోలీస్ కిష్టయ్య వంటి వారు ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారని అన్నారు. గత పది సంవత్సరాలుగా విద్యను పట్టించుకో కుండా ధనార్జన చేసుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ లను మొదలుకొని ప్రభుత్వ పాఠశాల ను, యూనివర్సిటీ లను మొత్తం నిర్లక్ష్యం చేసి పేద ప్రజలకు విద్యను దూరం చేసిన ఘనత గత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిం చిన సర్వేలో గతంలో 35, 36 స్థానంలో ఉన్న విద్య నేడు 18వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని ఈ ఘనత ప్రభుత్వ ఉపాధ్యా యులు, విద్యార్థుల దేనని ఆయన అన్నారు. ప్రస్తుతం 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని 11వేల ప్రైవేట్ పాఠశాలలో 32 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 27లక్షల మంది విద్యార్థులకు 9 రకాల వస్తువులతో కూడిన ఎడ్యుకేషన్ కిట్లను ఆగస్టు 15లోపు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు.

## ధర్మవరం ఇసుక ర్యాంపులో లోడింగ్ ఛార్జీల దందా..?

(మొదటి పేజీ తరువాయి)

ఛార్జీగా రూ.2,500 వసూలు చేయడానికి అధికారిక అనుమతి ఉందా? ప్రభుత్వం నిర్ణయించిన లోడింగ్ రేటు ఎంత? వసూలు చేస్తున్న మొత్తాలకు రసీదులు జారీ చేస్తున్నారా? ర్యాంపులో జరుగుతున్న వసూళ్లపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించారా? అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఈ ఆరోపణలపై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సొంత పార్టీ నేతపై వేటు.. అవినీతికి పాల్పడే మంత్రులు, ఉద్యోగులకు సీఎం విజయ్ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తన ప్రభుత్వంలో లంచాలకు, అవినీతికి తావులేదని... తప్పు చేసిన వారికి రెండో అవకాశం ఉండే ప్రసక్తే లేదని ఈరోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజలకు పూర్తి పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని చెప్పారు.సొంత పార్టీ నేతపైనే వేటు: ఇటీవల తమిళనాడు వెల్ఫేర్ అసోసియేషన్ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా జాయింట్ సెక్రటరీ వీరాస్వామి (టీవీకే పార్టీ) లంచం తీసుకుంటున్నట్లు ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీనిపై తీవ్ర రాజకీయ విమర్శలు రావడంతో... విజయ్ ఏమాత్రం ఉపేక్షించకుండా ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని పదవుల నుంచి తక్షణమే తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అనంతరం పోలీసులు కూడా వీరాస్వామిని అరెస్ట్ చేశారు.ఇటీవల కరూర్‌లో జరిగిన ప్రజాసభలో విజయ్ మాట్లాడుతూ ప్రజలకు కొండంత భరోసా ఇచ్చారు. "ఎవరైనా లంచం అడిగితే నిర్భయంగా 'ఇవ్వను' అని చెప్పండి. మీ వెనుక నేను ఉంటాను. ఒకవేళ ఇంకా ఒత్తిడి చేస్తే... ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న విజయ్ మా వెన్నంటి ఉన్నాడని ధైర్యంగా చెప్పండి" అంటూ ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడానికి తాము కట్టుబడి ఉన్నామని... ప్రజల సహకారంతోనే ఈ మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సొంత పార్టీ కీలక నేతపైనే కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా... అవినీతి విషయంలో తాను ఎంత కఠినంగా ఉంటానో విజయ్ చెప్పకనే చెప్పినట్లయింది.

## వైభవంగా గోల్కొండ బోనాల జాతర ప్రారంభం.. బోనం ఎత్తిన కొండా సురేఖ

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సాహం మధ్య ప్రారంభమైంది. ఈరోజు లంగర్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్.. మంత్రి కొండా సురేఖకు సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తడం విశేషంగా నిలిచింది.శ్రీ గోల్కొండ జగదాంబికా మహంకాళి ఎల్లమ్మ అమ్మవారికి ప్రభుత్వ పక్షాన మంత్రులు అధికారికంగా పట్టువస్త్రాలు, మొదటి 'బంగారు బోనం' సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం రూ. 11 లక్షల రూపాయల ప్రభుత్వ చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు.ఉత్సవాల ప్రారంభం సందర్భంగా శివసత్తుల పూనకాలు, పోతురాజుల వీర విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో లంగర్ హౌస్ పరిసర ప్రాంతాలన్నీ భక్తి పారవశ్యంతో ఊగిపోయాయి. ఈ వేడుకను కళ్లారా చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆషాఢ బోనాల జాతరకు గోల్కొండ కోట తొలి వేదిక కావడంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. నగర నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ఎక్కడికక్కడ భారీ బందోబస్తును మోహరించారు.

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?.. కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి

**ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ**

**డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్**

**సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి**

**ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు**

**పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026 కూడా ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందలేదు. ఈ ప్రతిపాదనల ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళల రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం చేయడంతో పాటు, లోక్‌సభ స్థానాల సంఖ్యను 850కు పెంచడం, 1976 తర్వాత తొలిసారి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు అవకాశం కల్పించనున్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
జులై | శుక్రవారం | 17 | 2026



# ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత -- ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి







**ఎస్ ఐ ఆర్. ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి -- పిలుపు**
**ముదక్పల్లి, మోపాల్ లో ఎస్ ఐ ఆర్. ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే**
**అధికారులకు విస్తృత సూచనలు**
**ప్రజల భాగస్వామ్యంతోనే 85 శాతం పూర్తి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా ప్రతినిధి ,:**

రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి అన్నారు. మోపాల్, ముదక్పల్లి గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ .ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రక్రియలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డబుల్ ఓట్లు, షిఫ్టింగ్, డెత్ ఓట్ల విషయంలో అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో అధికారులు ఇప్పటికే 85 శాతం మేర ఎస్ ఐ ఆర్. ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. మిగిలిన అర్హులైన ప్రతి ఓటరిని కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేసి ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో రూపొందించాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా బీజేపీపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ కేవలం ఓటు చోరీకే పరిమితం కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధ సంస్థలను ప్రభావితం చేయడం, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం జరుగుతోందని విమర్శించారు. అయోధ్య రామాలయ విరాళాల వ్యవహారంలోనూ అవకతవకలపై దేశవ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకే ఎస్ ఐ ఆర్. ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాయని తెలిపారు.ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా ఎస్ ఐ ఆర్. ప్రక్రియలో పాల్గొని తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే డా. . భూపతి రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల అప్రమత్తతతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, ప్రతి ఓటు విలువైనదేనని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి , రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,, తాసిల్దార్ రేఖ, రాము నాయక్, ముదక్ పల్లి జిపిఓ,జి పి ఓ గున్నం సంతోష్,, గ్రామ సర్పంచ్ నరేష్, మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక నిర్మాణ సాంకేతికతతో నాణ్యమైన భవనాల నిర్మాణం: ఎమ్మెల్యే డా. . భూపతి రెడ్డి





**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో షేర్ వాల్ టెక్నాలజీ అమలుకు కృషి చేస్తాం**
**షేర్ వాల్ టెక్నాలజీతో మోపాల్ పోలీస్ స్టేషన్ నిర్మాణం**
**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా ప్రతినిధి**

మోపాల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటన:ఆధునిక నిర్మాణ రంగంలో వేగం, నాణ్యత, భద్రతకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో షేర్ వాల్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి అన్నారు. గురువారం మోపాల్ మండల కేంద్రంలో షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను స్థానిక సిఐ సురేష్, ఎస్ఐ సుస్మిత తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పురోగతిని సంబంధిత అధికారులు, ఇంజనీర్లను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంప్రదాయ ఇటుక నిర్మాణాలకు బదులుగా రీన్‌ఫోర్స్‌డ్ సిమెంట్ కాంక్రీట్ (=జజ), స్టీల్ ఆధారంగా నిర్మించే షేర్ వాల్ టెక్నాలజీ భవనాలకు అధిక బలం, మన్నికను అందిస్తుందని తెలిపారు. ఈ విధానంలో నిర్మించిన భవనాలు భూకంపాలు, బలమైన గాలులు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని చెప్పారు.ఈ సాంకేతికతతో నిర్మాణ పనులు వేగంగా పూర్తికావడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కూడా మెరుగ్గా ఉంటాయని, ప్రభుత్వ భవనాల నిర్మాణంలో ఇది మంచి ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనలో ఇటువంటి ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.పేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో కూడా షేర్ వాల్ టెక్నాలజీని అమలు చేసే అవకాశాలపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా లబ్ధిదారులకు తక్కువ సమయంలో నాణ్యమైన, సురక్షితమైన, మన్నికైన ఇళ్లను అందించే అవకాశం ఉంటుందని చెప్పారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. నాణ్యత, పారదర్శకత, వేగవంతమైన నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి , రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,, మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి పార్టీ నాయకులు . మోపాల్ తాసిల్దార్ రేఖ, ఎంపీడీవో,రాము నాయక్,కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పూరీ రథ యాత్ర ప్రారంభం

**మన దునియా,పూరీ:జులై 16**




నేడు పూరీ రథ యాత్ర ప్రారంభం ప్రపంచ ప్రఖ్యాత పూరీ జగన్నాథ రథయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర తమ రథాల్లో భక్తులకు దర్శనం ఇవ్వను న్నారు. ఒడిశా ప్రభుత్వం ఈ భారీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అప్రమత్తం గా వ్యవహరిస్తోంది. గురువారం సాయంత్రం 4 గంటలకు రథయాత్ర ప్రారంభం కానుంది. ఇప్పటికే లక్ష మందికి పైగా భక్తులు పూరీకి చేరుకున్నారు. ఈ నెల 24న యాత్ర ముగుస్తుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం బిగ్ డెసిషన్..

**భారీగా పెంపు.. ముంచుకొస్తున్న మరో ముప్పు..**


**మన దునియా,న్యూఢిల్లీ:17**




కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై కీలక నిర్ణయం తీసుకుంది. వీటి ఎగుమతులకు సంబంధించి తాజాగా బిగ్ డెసిషన్ తీసుకుంది. పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై విధిస్తున్న విండ్‌ఫాల్ పన్నులను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. 15 రోజులకు ఒకసారి వీటిపై కేంద్రం సమీక్ష నిర్వహిస్తూ ఉంటుంది. తాజాగా నిర్వహించిన రివ్యూలో డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ఎగుమతులపై విండ్‌ఫాల్ పన్నును పెంచాలని నిర్ణయించింది. ఇక పెట్రోల్ ఎగుమతులపై పన్నును తగ్గించింది. జూలై 16వ తేదీ నుంచి కొత్త ట్యాక్సులు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. పెట్రోల్‌పై ఎగుమతి సుంకాన్ని లీటరుకు రూ. 4 నుండి రూ. 2.5కు తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇక డీజిల్ ఎగుమతులపై లీటరుకు రూ. 7.5 ఇప్పటివరకు ఉండగా.. నేటి నుంచి రూ. 15.5కు పెంచారు. అలాగే ఏవియేషన్ టర్బైన్ ఇంధన ఎగుమతులపై కూడా రూ. 7.5 నుంచి రూ. 14.5కు పెంచారు. డీజిల్, ఏటీఎఫ్ ఇంధనంపై ఎగుమతి సుంకాన్ని దాదాపు రెట్టింపు చేశారు. అమెరికా-ఇరాన్ మధ్య వార్ మళ్లీ స్టార్ట్ కావడంతో పాటు గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్న సమయంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో భారీగా హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ఈ పరిణామాల మధ్య విండ్‌ఫాల్ పన్నులో కేంద్రం మార్పులు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌పై అమెరికా తిరిగి నావికా దిగ్బంధనాన్ని విధించింది. దీంతో హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాపై ఆందోళనలు పెరిగాయి. దీని ఫలితంగా బుధవారం బ్రెంట్ క్రూడ్ ధరలు దాదాపు 2 శాతం పెరిగి బ్యారెల్‌కు 84.73 డాలర్లకు చేరుకు న్నాయి.భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, చమురు ట్యాంకర్లపై దాడులు కూడా ధరల పెరు గుదలకు దోహదపడ్డాయని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ప్రపంచవ్యా ప్తంగా ఉన్న ఆందోళనలు తదుపరి పెరుగుదలను పరిమితం చేశాయి. అటు రిటైల్ అవు ట్‌లెట్లలో డీజిల్ అమ్మకాలు పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ ఆమోదించిన వాహన ఇంధన ట్యాంకులు లేదా కంటైనర్లకు మాత్రమే పరిమితం చేశారు. ప్రతి వినియో గదారుడు లేదా వాహనానికి రోజువారీ డీజిల్ కొనుగోలు పరిమితిని 200 లీటర్లుగా నిర్ణయించారు. ఈ ఆంక్షలు 90 రోజుల పాటు అమలులో ఉంటాయి. ఉత్తర్వు ద్వారా ప్రభుత్వం వీటిని పొడిగించవచ్చు. పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా తలెత్తిన అధిక ఖర్చుల నుండి వినియోగదారులను రక్షించడానికి ప్రభుత్వఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రిటైల్ ఇంధన ధరలను అదుపులో ఉంచాయి. అయితే టోకు వినియోగదారులు మార్కెట్‌కు అనుగుణమైన ధరలను చెల్లించడంతో ధరల్లో వ్యత్యాసం ఏర్పడింది

# భర్త నుంచి ప్రాణహాని.. రక్షణ కల్పించాలని మహిళ విజ్ఞప్తి

**మన దునియా, జూలై 16, మంచిర్యాల జిల్లా**



తన భర్త వల్ల తనకు, తన ఇద్దరు పిల్లలకు ప్రాణహాని ఉందని, అధికారులు వెంటనే స్పందించి రక్షణ కల్పించాలని షిర్కే ఏరియాకు చెందిన స్వరూప రాణి కోరారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2012లో చీకటి శ్రీశైలంతో తన వివాహం జరిగిందని, అప్పటి నుంచి భర్త ఎలాంటి పని చేయకుండా తనను వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపించారు. వివాహానికి ముందు అతడు మరో ఇద్దరు మహిళలను వివాహం చేసుకున్న విషయం తనకు తెలియదని, మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఆరోగ్యమిత్రగా పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషిస్తున్నానని తెలిపారు. ఇటీవల తన భర్త నుంచి తనకు బెదిరింపులు వస్తున్నాయని, అతని బావ చంద్రమౌళి కూడా అతనికి సహకరిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని చెప్పారు.తనకు, తన పిల్లలకు ప్రాణహాని ఉందని, వెంటనే రక్షణ కల్పించి న్యాయం చేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆమె కోరారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## నేటి నుంచి తెలంగాణలో బోనాల జాతర ప్రారంభం

**మన దునియా,హైదరాబాద్:జులై 17**



నేటి నుంచి తెలంగాణలో బోనాల జాతర ప్రారంభం తెలంగాణలో ఆషాఢ మాసం బోనాల జాతర జులై 16వ తేదీ నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ మహంకాళి ఆలయంలో జరిగే తొలిపూజతో ఈ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా మొదలవుతాయి. ప్రభుత్వం తరపున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉదయం లంగర్‌హౌస్‌లో ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. అనంతరం, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో తొట్టెలను గోల్కొండ కోటలోని అమ్మవారి ఆలయానికి సమర్పిస్తారు.

## ఏపీ లిక్కర్ స్కాం లో ఈడీ దూకుడు!

**లిక్కర్ స్కాం దర్యాప్తు మరింత వేగవంతం!**

**మన దునియా,అమరావతి:జులై 16**




తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ను ఎన్ ఫోర్స్ మెంట్, డైరెక్టరేట్ మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏపీఎస్ బీసీ ఎల్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు కుమారుడు సునీల్ కుమారులను హైదరాబాద్ లోని చంచల్ గూడ, కేంద్ర కర్మాగారం నుంచి భారీ భద్రత నడుమ బషీర్ బాగ్ లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు. కోర్టు ఆదేశాల మేర కు ఈరోజు ఈ ముగ్గు రిని ఈడీ అధికారు లు కస్టడీలోకి తీసుకు ని విచారించనున్నా రు.ముందుగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, అనం తరం ఈడీ కార్యాల యానికి తరలించా రు. రానున్న మూడు రోజుల పాటు వాసు దేవ రెడ్డి, రాజ్ కసి రెడ్డి, సునీల్ కుమార్ ను విడివిడిగా, అవ సరమైతే ఎదురెదురు గా కూ ర్చోబెట్టి విచారించే అవకాశం ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా టెండర్ల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయ నే ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టింది. టెండర్ల నిబంధనలను నిబం ధనలకు విరుద్ధంగా మార్చడం వల్ల ప్రభు త్వానికి సుమారు రూ.195 కోట్ల మేర నష్టం జరిగిందని ఈడీ ఆరోపిస్తోంది. మూడు రోజుల కస్టడీ లో మద్యం రవాణా టెండర్ల కేటాయింపు ప్రక్రియ, టెండర్ల నిబంధనల మార్పు లు, ఆర్థిక లావాదేవీ లు, నిధుల బదిలీలు, సంబంధిత అధికారు ల పాత్ర తదితర కీలక అంశాలపై ఈడీ అధికారులు నింది తులను ప్రశ్నించే అవకాశం ఉంది.

## నీటి కోసం రోడ్డెక్కిన గురుకుల పాఠశాల విద్యార్థులు!

**మన దునయా,మహబూబాబాద్ జిల్లా:జులై 16**

గురుకుల పాఠశాల లో త్రాగు నీటి కష్టాలపై విద్యార్థులు భగ్గుమన్నారు. చదువుల తల్లి ఒడిలో ప్రశాంతంగా విద్యాభ్యాసం సాగిం చాల్సిన ఆ బాలికలు రోడ్డెక్కారు. ప్లే కార్డులు చేపట్టి నినాదించారు కనీస అవసరాలు తీర్చలేని నిర్లక్ష్యం యజమా న్యాన్ని నిలదీశారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గాంధీ నగర్‌లోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల లో గురువారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమను వేధిస్తున్న నీటి సమస్యను పరిష్కరించాలంటూ పాఠశాల విద్యార్థిను లు ఈరోజు ఉదయం రోడ్డుపైకి వచ్చి ధర్నా కు దిగారు. రహదారి పై బైఠాయించి, అధి కారులకు వ్యతిరేకం గా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. గత నెల రోజులుగా పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల తాము అతలాకుత లం అవుతున్నామని విద్యార్థినులు ఆవే దన వ్యక్తం చేశారు. ఉదయం లేచినప్పటి నుండి కనీసం వాష్ రూమ్‌లకు వెళ్లడానికి కూడా నీరులేక తీవ్ర ఇబ్బందులు పడు తున్నామని కన్నీ రుమున్నీరయ్యారు.బాత్రూమ్‌లను శుభ్రం చేయడానికి సైతం నీటి వసతి కల్పించ కుండా గురుకుల పాఠశాల యజమా న్యం తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని విద్యార్థిను లు ఆరోపించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్తే.. తలా పది రూపాయ లు వసూలు చేసి ఇస్తేనే మోటార్ లేదా పైప్‌లైన్ రిపేర్ చేయిస్తాం అని బాధ్యతారహితంగా సమాధానం ఇస్తు న్నారని విద్యార్థిను లు వాపోయారు. దీనికి తోడు సమ స్యలపై ప్రశ్నిస్తున్నం దుకు పాఠశాల ఉపాధ్యాయులు తమను మానసి కంగా వేధిస్తున్నారని వారు సంచలన ఆరోపణలు చేశారు.

విద్యార్థినుల డిమాండ్లు!

కనీస అవసరాల కోసం నీరు లేక మేము నరకం చూస్తున్నాం. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మా గురుకుల పాఠ శాలలో నీటి వసతి కల్పించాలి. మమ్మ ల్ని ఇబ్బంది పెడుతు న్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రోడ్డుపై విద్యార్థినుల ధర్నాతో ఆ ప్రాంతం లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందు కున్న స్థానిక అధికా రులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థిను లతో చర్చించడంతో వివాదం కాస్త సద్దుమణిగింది



# భారత్‌ను భయపెడుతున్న ఎల్ నినో.. చరిత్రలో ఎన్నడూ లేని కరువు రానుందా?

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 17**





వేసవితగ్గి వర్షాకాలం వచ్చినా ఎండలు మాత్రం తగ్గడం లేదు. దీనికి ప్రధాన కారణంగా వేగంగా తీవ్రరూపం దాల్చుతున్న 'ఎల్ నినో' అని తెలుస్తోంది. రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్న ఎల్‌నినో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ శాస్త్రవేత్తలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇది మునుపెన్నడూ లేని విదంగా చరిత్రలోనే అత్యంత బలమైన వాతావరణ మార్పులలో ఒకటిగా నిలువనున్నట్లు అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ధృవీకరించింది. ఈ ఏడాది చివరి నాటికి ఇది మరింత బలపడి, ఉత్తరార్ధగోళ శీతాకాలంలో గరిష్ట స్థాయికి చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

**గత రికార్డులను బద్దలు కొట్టే దిశగా..**

వాతావరణ శాస్త్రవేత్త జీక్ హౌస్‌ఫాదర్ 14 రకాల వాతావరణ నమూనాల నుండి సేకరించిన 667 అంచనాల విశ్లేషణ ప్రకారం.. ప్రస్తుత పొంచి ఉన్న ఈ ఎల్ నినో గతంలో కంటే ఎక్కవ వినాశాన్ని సృష్టించిన వచ్చని అంచనా వేస్తున్నారు. అంటే 1982-83, 1997-98, 2015-16 నాటి రికార్డులను కూడా ఇది అధిగమించే అవకాశం ఉందని తెలిపారు. 2015-16లో గరిష్టంగా 2.75లీజ ఉష్ణోగ్రత వ్యత్యాసం నమోదు కాగా, ఈసారి ఇది ఏకంగా 3.6లీజ వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ అంచనాలు నిజమేనా? ప్రస్తుత పరిస్థితి ఏంటి? డేటా ప్రకారం, జూలై 13 నాటికే పసిఫిక్ మహాసముద్రంలోని నినో 3.4; ప్రాంతంలో ఉష్ణోగ్రత వ్యత్యాసం 2.2లీజ కి చేరిందని.. 1982 నుండి ఉపగ్రహ రికార్డులను పరిశీలిస్తే, ఒక క్యాలెండర్ ఏడాదిలో ఇంత ముందుగానే ఈ స్థాయి వేడి నమోదు కావడం ఇదే మొదటిసారని నివేదికలు చెబుతున్నాయి. ఈ స్థాయిలో వేడెక్కడం అనే రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన వడగాలులు, వరదలు, కరువు పరిస్థితులు ఏర్పడడానికి సూచనలు కావొచ్చని నివేదికలు అంచనా వేస్తున్నాయి.బిభారతదేశంపై ఎలాంటి ప్రభావం ఉంటుందిభారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వర్షపాతం దీర్ఘకాల సగటులో కేవలం 90 శాతం మాత్రమే ఉండే అవకాశం ఉంది. సాధారణంగా ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించే 'హిందూ మహాసముద్ర ద్విధ్రువం' ఈసారి తటస్థంగా ఉందని.. అంటే, ఎల్ నినో సృష్టిస్తున్న నష్టాన్ని అడ్డుకునే ఎలాంటి సహజ పరిహార యంత్రాంగం ప్రస్తుతం మనకు అనుకూలంగా లేదని తెలిపింది. ఈ కారణంగా గత జూన్ నెలలో వర్షపాతం సాధారణం కంటే 40 శాతం తక్కువగా నమోదైందని.. గత 126 ఏళ్లలో ఇది దేశంలోనే 5వ అత్యంత తక్కువ వర్షపాతం జూన్‌లోనే నమోదైనట్టు తెలుస్తోంది.

## పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట.. ఒకరు మృతి, 100 మందికి పైగా గాయాలు

**మన దునియా,ఒడిశా:జులై 17**



ఒడిశాలోని పూరీలో గురువారం జరిగిన ప్రపంచ ప్రసిద్ధ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట చోటు చేసుకుంది. భారీగా తరలివచ్చిన భక్తుల కారణంగా గ్రాండ్ రోడ్ (బడా దండా) ప్రాంతంలో తీవ్ర రద్దీ నెలకొంది.ఈ క్రమంలో తొక్కిసలాటలాంటి పరిస్థితులు ఏర్పడడంతో వందలాది మంది భక్తులు అస్వస్థతకు గురయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఒకరు మృతి చెందగా, సుమారు 100 మందికి పైగా గాయాలు అయినట్లు తెలుస్తోంది. అత్యవసర సహాయక బృందాలు వెంటనే స్పందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి చికిత్స కోసం ఆసుపత్రులకు పంపించాయి.స్థానిక వర్గాల సమాచారం ప్రకారం.. ఈ ఘటనలో ఒక భక్తుడు మృతి చెందినట్లు సమాచారం. ఊపిరాడక స్పృహ కోల్పోయిన అతడిని వెంటనే పూరీ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలుస్తోంది. అయితే ఈ మరణంపై ఇప్పటివరకు అధికారుల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఘటన సమాచారం అందుకున్న ప్రత్యేక సహాయక బృందం (SRU), పోలీసులు, వైద్య సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. రద్దీ ప్రాంతంలో చిక్కుకున్న భక్తులను బయటకు తీసుకువచ్చి వైద్య సేవలు అందించారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు గ్రాండ్ రోడ్‌లో జనసమూహాన్ని నియంత్రించేందుకు అదనపు భద్రతా బలగాలను మోహరించారు. భక్తులు సురక్షితంగా రథయాత్రను వీక్షించేలా అధికారులు చర్యలు చేపట్టారు.ఇదిలా ఉండగా, జగన్నాథ రథయాత్ర గురువారం సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది. 12వ శతాబ్దానికి చెందిన శ్రీ జగన్నాథ ఆలయం నుంచి గుండిచా ఆలయం వరకు జరిగే ఈ వార్షిక మహోత్సవాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీకి చేరుకున్నారు. గంటల మోతలు, శంఖారావాల మధ్య చక్రరాజ సుదర్శనుడిని ముందుగా ఆలయం నుంచి బయటకు తీసుకువచ్చి సుభద్రాదేవి రథంపై ప్రతిష్ఠించారు. తర్వాత సుభద్రాదేవి విగ్రహాన్ని సంప్రదాయ 'శూన్య పహండి' వేడుకలో రథం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం బలభద్రుడు, చివరగా జగన్నాథ స్వామి విగ్రహాలను ఆలయం నుంచి బయటకు తీసుకురాగానే భక్తులు "జై జగన్నాథ్" నినాదాలతో గ్రాండ్ రోడ్‌ను మార్మోగించారు. అయితే భారీ జనసందోహం కారణంగా ఏర్పడిన రద్దీ ఈసారి రథయాత్రలో ఆందోళనకర పరిస్థితులకు దారితీసింది.

## పోచమ్మ దేవాలయం లో మంచినీటి బోరు ఏర్పాటు

**మన దునియా, జులై 16,మంచిర్యాల జిల్లా**

ఊరు మందమర్రి 24 వ వార్డు పోచమ్మ గుడి దేవాలయంలో గురువారం నాడు బోరు వేసి ఓపెన్ చేయడం జరిగిందని అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ అన్నారు. ఈ పోచమ్మ గుడి దేవాలయంలో వాటర్ ప్రాబ్లం ఉందని ఈ ఊరు మందమర్రి కి చెందిన మహిళలు అక్కలు అందరూ దగ్గరకొచ్చి మా గుడిలో నీళ్లు లేవు నీటి సౌకర్యం లేదని పోచమ్మ గుడి దేవునికి మొక్కినప్పుడు కనీసం నీళ్లు పోద్దాం అంటే చెంబడు నీళ్లు లేవని వారు చెప్పారు. వెంటనే కార్మిక మంత్రి వివేక్ వెంకట స్వామికి,ఎంపీ యంగ్ డైనమిక్ గడ్డం వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే బోరు వేయడం జరిగిందని.ఈ పోచమ్మ గుడి దేవాలయంలో నీటి సమస్య తీర్చడం జరిగిందని మంత్రి వివేక వెంకట స్వామికి ఎంపీ వంశీకృష్ణకు 24వ వార్డు ప్రజలు సంతోషం తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారని వారన్నారు. ఇవే కాకుండా మన మందమర్రి పట్టణంలో చేన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక వెంకట్ స్వామి ఎంతో అభివృద్ధి చేస్తున్నారని వారు చేసిన అభివృద్ధి గతంలో ఎవరు ఏ నాయకుడు కూడా చేయలేదని ప్రతి పట్టణంలో ప్రతి వార్డు వార్డుకు మార్నింగ్ వాక్ తో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఎక్కడికక్కడ వెంటనే అధికారులకు ఫోన్ చేసి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తున్నాడని అలాగే మన ఎంపీ పెద్దపల్లి వంశీకృష్ణ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడని రైల్వే బ్రిడ్జిలు గాని ట్రైన్స్ గాని పెద్దపెల్లి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి చేసి చూపిస్తూ నియోజకవర్గంని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాడని తండ్రి కొడుకులు అటు పెద్దపల్లి కి ఎంపీ వంశీకృష్ణ,చెన్నూరు నియోజకవర్గానికి మంత్రి వివేక్ వెంకటస్వామి ఎంతో అభివృద్ధి సేవ చేస్తున్నారని వారు ఈ నియోజకవర్గానికి ఉండడం అదృష్టమని వారి నాయకత్వంలో చెన్నూరు నియోజకవర్గం మందమర్రి, పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతున్నాయని ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమలరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడి మల్ల నర్సింగ్, దుర్గం ప్రభాకర్, నాగుల దుర్గయ్య, సత్తన్న తోటరాజు, అందెల రాజన్న, సంజీవ్, విజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 24 వ వార్డుల ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# నిజాంసాగర్ నీటి కోసం ఉద్యమం

**భారాసా, భాజపా ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాలు**

**మాజీ ఎమ్మెల్యే, భారాసా సీనియర్ నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్**

**ఉమ్మడి,కామారెడ్డి, జిల్లా ప్రతినిధి మన దునియా:**

వర్షాభవ పరిస్థితుల వల్ల నిజాంసాగర్ ఆయకట్టు కింద సాగుచేసిన పంటలు ఎండిపోతుంటే పాలకులు, పట్టించుకోవడం లేదంటూ భాజపా, భారాసా నాయకులు ఉద్యమాలు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం భాజపా నాయకులు తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయం ముందు భారాసా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో రైతు మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఆల్ది వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి రోజుకు ఒక టీఎంసీ నీటిని తరలించుకోవచ్చిందని గతంలో ప్రకటించిన ప్రస్తుత బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆ దిశగా అడుగులు వేసి, నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయించి, నిజాం సాగర్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలని బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్ చేశారు. లక్ష కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తూ భారాసా పార్టీపై ఉన్న కక్షతో ఉద్దేశపూర్వకంగా పంటలను ఎండ కొట్టడానికి నీటిని విడుదల చేయడం లేదంటూ బాజిరెడ్డి గోవర్ధన్ మండిపడ్డారు. అభివృద్ధి పనుల కోసమే కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు గొప్పగా చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి, ఎండుతున్న పంటలు కనిపించడం లేదా అంటూ బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు. ఇటీవల జాకోర ఎత్తిపోతల పథకం ప్రారంభం వచ్చిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి నిజాంసాగర్ నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు. కానీ ఆయన ప్రకటన ప్రకటనకే పరిమితమైందని ఆరోపించారు. తక్షణం ఇరిగేషన్ శాఖ మంత్రి ప్రకటించిన విధంగా



నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి ఎండుతున్న వరి, సోయా, మొక్కజొన్న, పెసర, మినుము పంటలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని బాజిరెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి తో మాట్లాడి నిజాంసాగర్ నీటిని పంటలకు విడుదల చేసే విధంగా చూడాలంటూ డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఆశించిన రీతిలో సగటు వర్షపాతం ఇప్పటివరకు నమోదు కాలేదని, చెరువులు, కుంటలు, ఎండిపోయాయని తక్షణంరైతులు వేసిన పంటలు ఎండకుండా చూడాలంటూ ప్రభుత్వం కు డిమాండ్ చేశారు.లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు ప్రస్తుతం వర్షాలు లేక, మరోపక్క భూగర్భ జలాలు తగ్గిపోవడంతో ఎండుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతుల తో మహాధర్నా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో భారాసా సీనియర్ నాయకులు జుబేర్, అంజిరెడ్డి, శ్రీనివాస్ రావు, ఎలమంచిలి శ్రీనివాసరావు, నార్ల రత్న కుమార్, గులాబీ శ్రేణులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై అటవీ శాఖ కొరడా.. ట్రాక్టర్ స్వాధీనం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా జూలై 16**




మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలోని ఇందన్‌పల్లి సెక్షన్‌లో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌ను అటవీ శాఖ ఆధీనంలో ఉంచి, సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వోలు శేషారామ్, హన్మంతరావు, ఎఫ్‌బీఓలు శ్రీనివాస్, తన్వీర్‌తో పాటు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందన్‌పల్లి అటవీ రేంజ్ అధికారి జి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలు, ఎకో సెన్సిటివ్ జోన్‌లలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణాపై అటవీ శాఖ నిరంతరం నిఘా ఉంచుతోందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం అనుమతించిన ఇసుక రీచ్‌ల నుంచే ఇసుకను వినియోగించాలని సూచించారు. ప్రభుత్వం ఇందుకోసం నిధులు కేటాయిస్తున్నప్పటికీ, కొందరు స్వలాభం కోసం అటవీ ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుకను తరలించడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడమే కాకుండా అటవీ శాఖపై ప్రజల్లో అపోహలు ఏర్పడుతున్నాయని తెలిపారు.ఇసుక భూగర్భ జలాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రకృతి సంపదను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండి అటవీ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా ఇలాంటి ఘటనలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాలలో పోస్టుల భర్తీకి చర్యలు

**టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి**

**మన దునియా,జూలై 16, మంచిర్యాల జిల్లా**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో తాత్కాలిక అధ్యాపకులు, ఉపాధ్యాయుల భర్తీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త కోటూరి రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 9 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసేందుకు తాత్కాలిక బోధనా సిబ్బంది ఎంపిక కొరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో అందుబాటులో ఉన్న ఖాళీల మేరకు తాత్కాలిక పద్ధతిన జూనియర్ లెక్చరర్ / పి జి టి/ టి జి టి/ స్పెషల్ టీచర్ల కొరకు ఈనెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో కార్యాలయ పని వేళలలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 25వ తేదీన జూనియర్ లెక్చరర్, పి జి టి క్యాడర్ ఖాళీలకు, 27వ తేదీన టి జి టి, స్పెషల్ టీచర్ క్యాడర్ 2 రోజులపాటు ఉదయం 9 నుండి తరగతి బోధన పరిశీలన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జూనియర్ లెక్చరర్, పి జి టి పోస్టులకు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పి.జి. డిగ్రీ తో పాటు బి.ఈడి. అర్హత, టి జి టి పోస్ట్ కు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బి.ఎస్ సి./బి. ఎ./ బి. కాం. డిగ్రీ కనీసం 50 శాతం మార్కులతో పాటు బి. ఈడి. అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు నిర్దేశిత తేదీలలో తమ పూర్తి బయోడేటా తో పాటు ధృవపత్రాల పరిశీలన కొరకు తమ విద్యార్హతలను తెలిపే ఒరిజినల్ ధ్రువపత్రాలు, ఒక జత నకలు ప్రతులను తీసుకొని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సకాలంలో హాజరుకావాలని తెలిపారు. బాలికల విద్యాలయాలలో పనిచేయడానికి మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులని, ప్రకటించబడిన ఖాళీలలో ఎంపిక కమిటీ నిర్ణయానికి లోబడి మార్పులు ఉండవచ్చని తెలిపారు. జిల్లాలో 40 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పురుషులకు జూనియర్స్ లెక్చరర్ విభాగంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటని, జువాలజీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, పి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోసైన్స్, సోషల్ స్టడీస్ లో ఒక్కొక్క పోస్టు, ఇంగ్లీష్ లో 2 పోస్టులు, టి.జి.టి. విభాగంలో బయో సైన్స్ ఒక్క పోస్టు, పార్ట్ టైం హిందీ లో 4 పోస్టులు, ఆర్ట్ టీచర్ 2 పోస్టులు, లైబ్రరీ ఒక పోస్టు ఉన్నాయని తెలిపారు. మహిళలకు జూనియర్ లెక్చరర్ విభాగంలో ఇంగ్లీష్, కెమిస్ట్రీ, సివిక్స్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో 2 పోస్టులు, పి.జి.టి. విభాగంలో ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులలో ఒక్కొక్క పోస్టు, టి.జి.టి. విభాగంలో మ్యాథమెటిక్స్, బయోలాజికల్ సైన్స్, సోషల్ స్టడీ లలో ఒక్కొక్క పోస్టు, హిందీ పార్ట్ టైం 4 పోస్టులు, పి.ఈ.టి./ పి.డి. 2 పోస్టులు, మ్యూజిక్ టీచర్, క్రాఫ్ట్ టీచర్, లైబ్రరీయన్, స్టాఫ్ నర్స్ లలో ఒక్కొక్క పోస్టు ఉన్నాయని తెలిపారు. జూన్ 27, 2026 నాడు లక్షెట్టిపేటలో నిర్వహించిన పార్ట్ టైం టీచర్స్ ఎంపిక డెమోకు హాజరైన వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ ఎస్ఐ శివరాం

- ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న శివరాం
- పాల్గొన్న ధర్పల్లి మండల పార్టీ నాయకులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ధర్పల్లి మండలం మేలియా తాండా కు చెందిన రిటైర్డ్ ఎస్ఐ బాదావత్ శివరాం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని .. కష్టపడ్డా వారికి పార్టీలో సముచిత ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు బాల్ రాజు, శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నందిపేట్ తహసీల్దార్ సస్పెన్షన్






**ఉదయం తనిఖీ... సాయంత్రం వరకు తహసీల్దార్ పై వేటు వేసిన జిల్లా కలెక్టర్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నందిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన సందర్భంగా లోపాలను గుర్తించి తహసిల్దార్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా అక్రమాలకు తావుకల్పించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాలు అసైన్డ్ భూములు కబ్జాకు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల దేనని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. రికార్డులను పక్కాగా నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు. ఉదయం హెచ్చరించిన జిల్లా కలెక్టర్ సాయంత్రం వరకు తహసీల్దార్ సంతోష్ రెడ్డిపై వేటు వేయడం కలకలం రేపింది. రెవెన్యూ శాఖ లో తహసీల్దార్ ని సస్పెండ్ చేయడం చర్చనీయాంశంగా మారి ంది.నిబంధనలకు విరుద్ధంగా అసైన్మెం ట్ భూములను నందిపేట్ తహసీల్దార్ సంతోష్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ .. విచారణ చేసారు. జరిపించిన అనంతరం సస్పెండ్ మండలంలోని ప్రతి గ్రామంలో అసైన్మెంట్ భూములు అధికంగా ఉన్నాయి. ఆస్తి బదలాయింపు కోసం వేచి ఉన్న దరఖాస్తులను లబ్దిదారులతో మాట్లాడు కొని వాటిని పట్టాలు చేస్తున్నారని కలెక్టర్ కు ఫిర్యాదులు వెళ్ళాయి. దీనిపై ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ విచారణ చేసి కలెక్టర్ కు నివేదికను అందజేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నందిపేట్ తహసిల్దార్ సంతోష్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ నందిపేట మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. పాఠశాల ఆవరణను, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, తరగతి గదులను పరిశీలించారు. బియ్యం బస్తాలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకూడదని నిర్వాహకులకు సూచించారు.ఆహార పదార్థాలు కలుషితం కాకుండా శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. చిన్నచిన్న లోపాలను గమనించిన కలెక్టర్, వాటిని సరి చేసుకోవాలని సూచించారు. బాలికలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. అనంతరం 7వ తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో భేటీ అయ్యారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా తెలుసుకున్నారు. పలు ప్రశ్నలు వేసి, విద్యార్థినుల అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు.వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు తప్ప ఇతరులు ఎవరు వచ్చినా వారితో వెళ్లకూడదని జాగ్రత్తలు సూచించారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహుమతులను విద్యార్థినులకు అందించారు. ఇష్టపడి



చదువుకోవాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని ఉద్బోధించారు. వారిలో స్ఫూర్తిని పెంపొందింపజ ేశారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవన సముదాయం పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శాంతికుమారి తదితరులు ఉన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## మీసేవ'లలో అక్రమాలు.. రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందాలు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

మీసేవ కేంద్రాల్లో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదులు రావడంతో విజిలెన్స్? అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం.సర్టిఫికెట్ల విషయంలో అవినీతి..మీసేవ కేంద్రాల్లో సాధారణంగా ప్రజలు కళ్యాణలక్ష్మి, బర్త్ అండ్ డెత్, కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటుంటారు. అయితే చాలామందికి దరఖాస్తు చేసిన అనంతరం సర్టిఫికెట్ తీసుకునే విషయంలో ఎవరికి కలవాలి.. ఎక్కడ కలవాలనే సందిగ్ధంలో ఉంటారు. అలాగే కొన్నింటికి సరైన పత్రాలు వారి వద్ద ఉండవు. అయితే దీనిని అవకాశంగా తీసుకుంటున్న కొంతమంది మీసేవ సెంటర్ల నిర్వాహకులు తాము సర్టిఫికెట్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా విజిలెన్స్? అధికారులకు సమాచారం అందింది. దీంతో నగరంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న మీసేవ సెంటర్లలో అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఇప్పటివరకు ఇచ్చిన సర్టిఫికెట్లు.. దరఖాస్తులు తదితర వివరాలను సేకరించినట్లు తెలిసింది.

## కృష్ణవేణి కాలేజ్ నయీనగర్ క్యాంపస్ కథ ఏంటిది..?

**కనీసం కాలేజీ బోర్డు కూడా కనిపించని క్యాంపస్..!**

**ఒక్క కాలేజీనా..? లేక ఒకే ప్రాంగణంలో మరిన్ని కాలేజీల నిర్వహణా..?**

**విద్యార్థులు, తల్లిదండ్రులను అయోమయంలోకి నెడుతున్న పరిస్థితులు..!**

**మన దునియా,హనుమకొండ జిల్లా:జులై 17**

హనుమకొండ జిల్లా నయీనగర్‌లోని కృష్ణవేణి కాలేజ్ క్యాంపస్‌పై కనీసం కాలేజీ పేరుతో స్పష్టమైన బోర్డు కూడా కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. విద్యాసంస్థ నిర్వహిస్తున్న ప్రాంగణంలో గుర్తింపు బోర్డు లేకపోవడం వెనుక కారణాలేంటి అనే సందేహాలు వినిపిస్తున్నాయి.అసలు ఈ క్యాంపస్‌లో ఒకే కాలేజీ నిర్వహిస్తున్నారా? లేక ఒకే ప్రాంగణంలో వేర్వేరు పేర్లతో మరిన్ని కాలేజీలు నడుస్తున్నాయా? విద్యార్థుల అడ్మిషన్లు ఏ సంస్థ పేరుతో తీసుకుంటున్నారు? బోధన ఏ కాలేజీ పేరుతో జరుగుతోంది? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల్లో చర్చనీయాంశంగా మారాయి. సంబంధిత విద్యాశాఖ అధికారులు క్యాంపస్‌ను తనిఖీ చేసి, అక్కడ నిర్వహిస్తున్న విద్యాసంస్థల అనుమతులు,గుర్తింపులు, అనుబంధాలు,బోర్డుల ప్రదర్శన, నిబంధనల అమలు వంటి అంశాలపై వాస్తవాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

## వాన దేవుడు కరుణించవా. అంటూ రైతన్నల కన్నీరు. చినుకమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా వర్షాల కోసం రైతన్న ఎదురుచూపులు. వర్షాల కోసం ఆకాశాన్ని చూస్తున్న రైతన్న కాజపురం నరసయ్య.

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలాలలోని పలు గ్రామాలలో వర్షం కోసం ఎదురుచూస్తున్నారు రైతులు వర్ష ప్రభావ పరిస్థితులు కారణంగా రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తొలకరిని నమ్మి విత్తనాలు వేసిన సరైన సమయానికి వానలు పడక పంటలు ఎండు ముఖం పట్టాయి. వర్షాలు కురుస్తాయని ఆశతో విత్తనాలు నాటిన వరి. పత్తి. మొక్క జొన్న. రైతులు వరుణుడి మొఖం చాటేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. వర్షం కోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ వానకాలం ఆలస్యంతో రుతుపవనాలు రావడంతో అక్కడక్కడ వర్షాలు కురిసాయి. దుక్కి దున్ని. పంటలు వేశారు. మొక్కజొన్న. వరి.పత్తి విత్తనం నాటి నుండి నేటి వరకు వర్షాలు కురువకపోవడంతో విత్తనాలు. బుడ్డిపోతున్నాయి విత్తనాలు మొలకెత్తేదానుకు నాన తంటాలు పడుతున్నారు. విత్తనాల సాగు కోసం అప్పు తెచ్చి పంట సాగు చేస్తే వర్షం పడక రైతన్న ఆకాశం వైపు చూస్తున్నాడు. అమలుకెత్తిన విత్తనాల ప్రాణం వర్షపు చినుకులతో చిగురించాలని. ఆశగా వాన దేవుడా కరుణించవా అంటూ. గ్రామాలలో గ్రామా దేవతలకు జలాభిషేకం చేయాలని కొన్ని గ్రామాలలో నిర్ణయించుకున్నారు రైతులందరూ ఆకాశం వైపు చూసి వానమ్మ వానమ్మ ఒక్కసారి రావమ్మా అంటూ కంటపడిన దేవుళ్లను మొక్కుతున్నారు. రైతుల మొరను విని వానదేవుడు కరుణించవా అంటూ రైతులు ఆవేదనకు గురవుతున్నారు. చినకమ్మ ఒక్కసారి వచ్చిపోవమా వర్షాల కోసం రైతన్న ఎదురుచూపులు. వరుణుడు కరుణ లేక ఆందోళనలో అన్నదాతలు. వానల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు. నీళ్లు లేక వరినాట్లు ఎండిపోతున్నాయని రైతన్నలు ఆవేదనకు గురవుతున్నారు వానకాలం మొదలై రెండు నెలలు దాటింది అయినా వరుణుడు కరుణించడం లేదు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సరపడా వానలు కురవడం లేదు. ఈపాటికి సాగు పనులతో కళకళలాడాల్సిన పంట పొలాలు బోసిపోతున్నాయి. భానుడు ప్రతిపనికి ఎండుతున్న మొక్కజొన్న పంట. మొలికెత్తి తగిన తేమ మొలకెత్తిన పంట ఎండవేడికి వాడిపోతుంది. మళ్లీ విత్తనాలు వేసే పరిస్థితి వస్తుందేమో అని రైతులు భయపడుతున్నారు. వర్షం పైనే ఆధారపడి రైతన్నలు ఆకాశం వైపు చూస్తున్నారు చినుకమ్మ ఓ చినుకమ్మ ఒక్కసారి రావమ్మా అంటూ పాట రూపంలో వాన దేవుని పిలుస్తున్నారు. కొన్ని గ్రామాలలో గ్రామ దేవతలకు జలాభిషేకాలు ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# పరారీలో నలుగురు వ్యక్తులు














**నాటు తుపాకీ స్వాధీనం**

**నిజామాబాద్ జిల్లా భీంగల్ అటవీ ప్రాంతంలో చిరుతను చంపిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలివెల్లడి మరో నలుగురు పరారీలో ఉన్నారని, పట్టుబడిన ఇద్దరి నుంచి ఒక నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నట్టు గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.. సీపీ సాయి చైతన్య**

**దేవక్కపేట్ అటవీ ప్రాంతంలో నాటు తుపాకులు స్వాధీనం**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

కథనం ప్రకారం... నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ పరిధిలోని భీంగల్ మండలం కారేపల్లి దక్షిణ బీట్ నందు ఒక చిరుతపులిని కొందరు వ్యక్తులు హతమార్చినట్లు వచ్చిన సమాచారం మేరకు కమ్మర్ పల్లి రేంజ్ అధికారి కే అనిత, సిబ్బంది భీంగల్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన మలావత్ సంజీవ్, దేవక్క పేట గ్రామానికి చెందిన సిరిసిల్ల రాములు అనే అనుమానిత వ్యక్తులను విచారించగా వారు ఒక చిరుత పులిని హతమార్చినట్లు ఒప్పుకున్నారు. వారిని విచారించగా కారేపల్లి దక్షిణ బీట్ పరిధిలోని 79 కంపార్ట్మెంటులో హతమార్చిన చిరుత పులి కళేబరాన్ని దాచినట్లు తెలిపారు. కమ్మర్ పల్లి అటవీ క్షేత్రాధికారి సిబ్బందికి వారు ఆ కళేబరాన్ని భూమిలో దాచిపెట్టిన ప్రదేశాన్ని చూపించి తామే భూమిలో దాచిపెట్టిన ప్రదేశాన్ని చూపించి తామే స్వయంగా తవ్వి తీసినారు. దానిని చిరుత పులి కళేబరంగా గుర్తించారు అటవీశాఖ అదికారులు. మాలావత్ సంజీవ్ అనే వ్యక్తి భీంగల్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి. సుమారు ఒక నెల రోజుల క్రితం మేకల మందను కారేపల్లి అటవీ ప్రాంతంలో మేపడానికి వెళ్లగా ఒక ఆడమేకను చిరుత పులి హతమార్చింది. ఈ విషయాన్ని తన గ్రామంలోని ఇతర వ్యక్తులకు తెలపగా ఈ విషయాన్ని తెలుసుకున్న దేవక్క పేట గ్రామానికి చెందిన సిరిసిల్ల రాములు చిరుత పులి తిరిగి ఆ కళేబరం దగ్గరికి వస్తుందని దాన్ని చంపి దాని శరీర భాగాలను అమ్ముకుంటే లక్షల్లో డబ్బు వస్తుందని మాలావత్ సంజీవ్ కు ఆశ చూపినాడు. ఆ రాత్రి మలావత్ సంజీవ్ తన గ్రామానికి చెందిన ఇతర నలుగురు వ్యక్తులతో కలిసి ఆ కళేబరంలోకి గడ్డి మందును సిరంజి ద్వారా ఎక్కించినారు. మరుసటి రోజు ఉదయం ఆ ప్రాంతానికి నిందితులు వెళ్లి చూడగా చిరుత పులి చనిపోయి ఉంది. ఈ విషయాన్ని మలవత్ సంజీవ్ సిరిసిల్ల రాములు ఇతర నలుగురు వ్యక్తులకు తెలిపినాడు. వారు అక్కడికి వచ్చిన తర్వాత ఆ కళేబరాన్ని దాచిపెట్టి సరైన కొనుగోలుదారుడు దొరికిన తర్వాత దానిని తీసి అమ్ముకుందామని నిర్ణయించుకున్నారు. విచారణలో భాగంగా సిరిసిల్ల రాములు ఇంట్లో తనిఖీ చేయగా అక్రమంగా దాచిన ఎటువంటి ఆయుధ లైసెన్స్ లేని ఒక నాటు తుపాకీ దొరికినది. దానిని అటవీశాఖ అధికారులు తదుపరి విచారణ కొరకై భీంగల్ పోలీసులకు అప్పగించినారు.ఉద్దేశపూర్వకంగా వన్యప్రాణి అయినా చిరుత పులిని చంపిన నేరానికి గురువారం ఇద్దరు వ్యక్తులను అటవీశాఖ అధికారులు అరెస్టు చేయడం జరిగింది. ఇతర నలుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారు .వీరిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 2022, తెలంగాణ అటవీ చట్టం,జీవవైవిద్య చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. నిందితులను ఆర్మూరు న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని సీపీ సాయి చైతన్య తెలిపారు..

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**భారీగా నగదు స్వాధీనం**

**10 మంది అరెస్ట్, ఇద్దరు పరారీ**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

2 నిజామాబాద్ నగరంలోని గంగాస్థాన్ కాలనీలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో భారీగా నగదుతో పాటు పేకాట ఆడుతున్న పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, పేకాట స్థావరంపై దాడి చేసి మొత్తం 10 మందిని అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి దాడి పరారయ్యారు. అరెస్టైన వారిలో పలువురు ప్రముఖులు ఉన్నట్లు తెలుస్తోంది. సమయంలో పోలీసులు భారీ సంఖ్యలో మొబైల్ ఫోన్లు, పలు కార్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ పేకాట రాయుళ్లను తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్




రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎస్త్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
జులై । శుక్రవారం । 17 । 2026



# భారత పేసర్ గుర్నూర్ బ్రార్‌కు డీమెరిట్ పాయింట్.. ఐసీసీ సీరియస్ వార్నింగ్!

**ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద ఒక డీమెరిట్ పాయింట్ నమోదు**

**ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో బ్యాటర్ వైపు బంతి విసిరిన ఘటన**

**తప్పును అంగీకరించడంతో విచారణ లేకుండానే శిక్ష ఖరారు**

**రెండేళ్ల కాలంలో గుర్నూర్‌కు ఇదే తొలి తప్పిదం**



భారత యువ ఫాస్ట్ బౌలర్ గుర్నూర్ సింగ్ బ్రార్‌పై ఐసీసీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అతడికి అధికారికంగా హెచ్చరిక జారీ చేయడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్‌ను రికార్డుల్లో నమోదు చేసింది. ఈ మేరకు ఐసీసీ నేడు ఒక ప్రకటన విడుదల చేసింది.వివరాల్లోకి వెళితే.. ఈ నెల 14న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 8వ ఓవర్లో బౌలింగ్ చేస్తున్న గుర్నూర్ బ్రార్, బంతిని అందుకుని బ్యాటర్ వైపు అనుచితంగా, ప్రమాదకరంగా విసిరాడు. ఇది ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.9ను స్పష్టంగా ఉల్లంఘించడమేనని మ్యాచ్ అధికారులు నిర్ధారించారు. 'అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా క్రీడాకారుడిపై లేదా సమీపంలోకి అనుచితంగా, ప్రమాదకరంగా బంతిని విసరడం' ఈ నిబంధన పరిధిలోకి వస్తుంది.ఈ ఆరోపణలను ఆన్‌ఫీల్డ్ అంపైర్లు కుమార్ ధర్మసేన, మైక్ బర్న్స్, థర్డ్ అంపైర్ శామ్ నొగాజ్‌స్కీ, ఫోర్త్ అంపైర్ రస్సెల్ వారెన్ మోపారు. అయితే, గుర్నూర్ బ్రార్ తన తప్పును అంగీకరించాడు. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ప్రతిపాదించిన శిక్షకు అంగీకారం తెలపడంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే శిక్షను ఖరారు చేశారు. గత 24 నెలల కాలంలో గుర్నూర్‌కు ఇదే మొదటి తప్పిదం కావడం గమనార్హం.లెవల్ 1 ఉల్లంఘనలకు సాధారణంగా అధికారిక హెచ్చరిక నుంచి ఆటగాడి మ్యాచ్ ఫీజులో 50 శాతం వరకు జరిమానా, ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్లు విధించే అవకాశం ఉంటుంది. ఒక ఆటగాడి ఖాతాలో 24 నెలల వ్యవధిలో నాలుగు లేదా అంతకంటే ఎక్కువ డీమెరిట్ పాయింట్లు చేరితే, వాటిని సస్పెన్షన్ పాయింట్లుగా మార్చి నిషేధం విధిస్తారు. రెండు సస్పెన్షన్ పాయింట్లు ఒక టెస్టు లేదా రెండు వన్డేలు/టీ20ల నిషేధానికి సమానం. కాగా, ఈ సిరీస్‌లో తొలి వన్డేను 6 వికెట్ల తేడాతో గెలిచిన భారత్ 1-0 ఆధిక్యంలో ఉంది. నేడు కార్డిఫ్‌లో ఇరు జట్ల మధ్య రెండో వన్డే జరగనుంది.

# విరాట్ కోహ్లీ సక్సెస్ రహస్యం అదే.. ఆసక్తికర విషయం చెప్పిన అభిషేక్ నాయర్

**కోహ్లీ విజయ రహస్యాన్ని బయటపెట్టిన మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్**

**ఆస్ట్రేలియాలో కోహ్లీ ఫామ్‌లో లేనప్పుడు జరిగిన సంభాషణను గుర్తుచేసుకున్న వైనం**

**తాను టెక్నికల్ సలహా ఇస్తానంటే కోహ్లీ సున్నితంగా తిరస్కరించాడని వెల్లడి**

**తన పద్ధతులపై ఉన్న నమ్మకమే కోహ్లీని గొప్ప ఆటగాడిగా నిలబెట్టిందని ప్రశంస**

**విరాట్, రోహిత్ లాంటి ఆటగాళ్లపై తనకు అపారమైన గౌరవం ఉందని వ్యాఖ్య**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అపారమైన విజయాల వెనుక ఉన్న అసలు రహస్యం, తన ఆట పద్ధతులపై అతనికి ఉన్న అచంచలమైన నమ్మకమేనని భారత మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ అన్నాడు. గతంలో ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సమయంలో జరిగిన ఒక సంభాషణను గుర్తుచేసుకుంటూ, కోహ్లీ మైండ్‌సెట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ నాయర్ ఈ విషయాలను పంచుకున్నాడు.కొన్నేళ్ల క్రితం ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ వరుసగా రెండుసార్లు డకౌట్ అయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అప్పుడే తాను భారత జట్టు సహాయక కోచ్ పదవి నుంచి తప్పుకున్నానని, అయినా కోహ్లీతో టచ్‌లో ఉన్నానని నాయర్ తెలిపాడు. "ఆ సమయంలో నేను కోహ్లీకి ఫోన్ చేసి, అంతా బాగానే ఉందా? ఏమైనా మాట్లాడాలనుకుంటున్నావా? అని అడిగాను. దానికి కోహ్లీ చాలా ప్రశాంతంగా 'అంతా బాగానే ఉంది. ఇదంతా ఆటలో భాగమే' అని సమాధానమిచ్చాడు" అని నాయర్ చెప్పాడు.ఆ తర్వాత తాను ఒక టెక్నికల్ విషయాన్ని గమనించానని, దాని గురించి చెప్పాలనుకుంటున్నానని కోహ్లీ అనుమతి కోరానని నాయర్ తెలిపాడు. "నేను 'ఒక విషయం గమనించాను. వింటావా?' అని అడిగాను. దానికి అతను నవ్వుతూ 'వద్దు, నేను నా పద్ధతిలోనే చేస్తాను' అని సున్నితంగా తిరస్కరించాడు. నాకు నవ్వొచ్చింది. ఆ తర్వాతి మ్యాచ్ అనంతరం నాకు అతడి నుంచి 'నేను నా పద్ధతిలోనే చేశాను' అనే సమాధానం వచ్చింది" అని నాయర్ ఆ సంభాషణను వివరించాడు.ఈ ఒక్క సంఘటన విరాట్ కోహ్లీ ఎంతటి గొప్ప ఆటగాడో చెబుతుందని నాయర్ అభిప్రాయపడ్డాడు. "నా దృష్టిలో విరాట్ కోహ్లీ గొప్పతనానికి ఇదే నిదర్శనం. కఠిన సమయాల్లో ఎలా ఆడాలో గొప్ప ఆటగాళ్లకు బాగా తెలుసు. మనం విశ్లేషించగలం, ఊహించగలం. కానీ, వాళ్లు అంతర్జాతీయ స్థాయిలో పదేపదే రాణించి నిరూపించుకున్నారు. అందుకే విరాట్, రోహిత్ వంటి ఆటగాళ్లంటే నాకు అపారమైన గౌరవం" అని నాయర్ తెలిపాడు. తమ మీద తమకు ఉన్న ఈ నమ్మకమే వారిని మిగతా ఆటగాళ్ల నుంచి ప్రత్యేకంగా నిలుపుతుందని పేర్కొన్నాడు.



# ఇంగ్లండ్ బౌలర్ల ధాటికి టీమిండియా తడబాటు... 233 ఆలౌట్



**కార్డిఫ్ లో టీమిండియా, ఇంగ్లండ్ రెండో వన్డే**

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్**

**టీమిండియాకు మొదట బ్యాటింగ్**

**44 ఓవర్లలో 233 పరుగులకే ఆలౌట్**

**రాణించిన శ్రేయస్ అయ్యర్, కోహ్లీ**

ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత జట్టు బ్యాటింగ్ వైఫల్యంతో తక్కువ స్కోరుకే పరిమితమైంది. విరాట్ కోహ్లీ (65), శ్రేయస్ అయ్యర్ (66) హాఫ్ సెంచరీలతో రాణించినప్పటికీ, మిగతా బ్యాటర్ల నుంచి సహకారం అందకపోవడంతో టీమిండియా 44 ఓవర్లలో 233 పరుగులకే ఆలౌటైంది. ఇంగ్లండ్ బౌలర్లు జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్ చెరో 3 వికెట్లతో భారత్‌ను దెబ్బతీశారు.సోఫియా గార్డెన్స్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్, భారత బ్యాటర్లను ఆది నుంచే ఒత్తిడిలోకి నెట్టింది. శుభ్‌మన్ గిల్ (31) వేగంగా ఆడినా, కెప్టెన్ రోహిత్ శర్మ (26) మాత్రం నిలదొక్కుకోవడానికి ఇబ్బంది పడ్డాడు. ఇషాన్ కిషన్ (1) కూడా నిరాశపరిచాడు. ఈ దశలో కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ కలిసి నాలుగో వికెట్‌కు 67 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. అయితే, మంచి ఊపు మీద కనిపించిన కోహ్లీ ఔటైన తర్వాత భారత ఇన్నింగ్స్ మళ్లీ గాడితప్పింది. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే వెంటవెంటనే పెవిలియన్ చేరారు. ఒకవైపు వికెట్లు పడుతున్నా నిలకడగా ఆడిన శ్రేయస్ అయ్యర్ జట్టు స్కోరును ముందుకు నడిపాడు. చివర్లో జస్ప్రీత్ బుమ్రా కేవలం 13 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 20 పరుగులు చేసి జట్టు స్కోరు 230 దాటడంలో తోడ్పడ్డాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్, అట్కిన్సన్‌తో పాటు సాఖిబ్ మహమూద్ (2 వికెట్లు) రాణించాడు. శామ్ కరన్, విల్ జాక్స్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్ గెలవాలంటే ఇంగ్లండ్ 234 పరుగులు చేయాల్సి ఉంది.

# వైభవ్ సూర్యవంశీపై ఎఫ్1 రేసర్ ప్రశంసలు

**టెక్నాలజీ వల్లే క్రీడల్లో యువతరం రాణిస్తోందని వ్యాఖ్య**

**తనకు పంజాబీ మూలాలున్నాయని వెల్లడించిన ఆర్విద్ లిండ్‌బ్లాడ్**

**ఫ్1 రేసర్‌నైనా, ఇంకా పబ్లిక్ రోడ్ డ్రైవింగ్ లైసెన్స్ రాలేదని సరదా వ్యాఖ్య**

ఫార్ములా వన్ (ఫ్1) రేసింగ్ బుల్స్ డ్రైవర్ ఆర్విద్ లిండ్‌బ్లాడ్, భారత యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ప్రశంసలు కురిపించాడు. మెరుగైన సాంకేతికత, చిన్న వయసులోనే సమాచారం అందుబాటులో ఉండటం వల్లే నేటి తరం అథ్లెట్లు క్రీడల్లో వేగంగా రాణిస్తున్నారని, వైభవ్ దీనికి చక్కటి ఉదాహరణ అని ఆయన అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్, భారత్ మధ్య జరిగిన మొదటి వన్డే సందర్భంగా ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.భారత సంతతికి చెందిన ఆర్విద్ మాట్లాడుతూ.. "ఈ మార్పు అన్ని క్రీడల్లోనూ కనిపిస్తోంది. టెక్నాలజీ మెరుగుపడటంతో చిన్న వయసులోనే మెరుగైన సమాచారం, శిక్షణ అందుబాటులోకి వస్తున్నాయి. అందుకే యువకులు అద్భుతంగా రాణిస్తున్నారు. క్రికెట్‌లోనూ 15 ఏళ్లకే వైభవ్ సూర్యవంశీ అద్భుతంగా ఆడుతున్నాడు. ఇది క్రీడల్లో వస్తున్న సహజమైన మార్పు" అని వివరించాడు.ఇదే సమయంలో తన భారతీయ మూలాల గురించి కూడా ఆర్విద్ పంచుకున్నాడు. "మా నానమ్మ, తాతయ్య పంజాబీలు. నా భారతీయ మూలాలతో నాకు బలమైన అనుబంధం ఉంది. మా నానమ్మ చేసే భారతీయ వంటకాలంటే నాకు చాలా ఇష్టం" అని చెప్పాడు. గతేడాది ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో పిల్లలతో కలిసి క్రికెట్ ఆడిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. ఇటీవల బ్రిటిష్ గ్రాండ్ ప్రీలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను కలిశానని, ఇద్దరి కుటుంబ మూలాలు పంజాబ్‌కు చెందినవే కావడం సంతోషంగా ఉందని తెలిపాడు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన కార్లను నడిపినా, తనకు ఇంకా పబ్లిక్ రోడ్ డ్రైవింగ్ లైసెన్స్ రాలేదని ఆర్విద్ నవ్వుతూ చెప్పాడు. "నిన్ననే నా మొదటి రోడ్ డ్రైవింగ్ పాఠం తీసుకున్నా. ఇది కాస్త సిల్లీగా అనిపిస్తోంది, త్వరలోనే లైసెన్స్ పొందాలి" అని సరదాగా వ్యాఖ్యానించాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# యుద్ధభూమిలో ప్రభాస్.. 'ఫౌజీ' విడుదల తేదీ వచ్చేసింది!




**'ఫౌజీ' చిత్రం 2026 డిసెంబర్ 3న విడుదల**

**రిలీజ్ డేట్‌తో పాటు ప్రభాస్ కొత్త పోస్టర్ విడుదల**

**యుద్ధభూమి మధ్య ప్రభాస్ పవర్‌ఫుల్ లుక్**

**సోషల్ మీడియాలో లుక్ వైరల్**

ప్రభాస్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'ఫౌజీ' సినిమా విడుదల తేదీ ఖరారైంది. ఒక పోస్టర్‌తోనే సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు. యుద్ధభూమి నేపథ్యాన్ని చూపించిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిత్ర బృందం ప్రకటించిన వివరాల ప్రకారం 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా 2026 డిసెంబర్ 3న విడుదల కానుంది. ప్రభాస్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ప్రభాస్‌కు సంబంధించిన కొంత షూటింగ్ మాత్రమే మిగిలి ఉండగా, నిర్ణయించిన తేదీకే సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో చిత్రీకరణ, పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది.కొత్త పోస్టర్‌లో ప్రభాస్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించారు. వర్షంలో తడిసిపోయి, రక్తపు మరకలతో, గాయాలతో యుద్ధభూమి మధ్య కూర్చున్న ఆయన చేతిలో తుపాకీ కనిపిస్తోంది. చుట్టూ మృతదేహాలు, శిథిలాలు కనిపించేలా పోస్టర్‌ను డిజైన్ చేశారు. 'ఒంటరిగా పోరాడే ఓ బెటాలియన్' అనే ట్యాగ్‌లైన్‌తో కథ యుద్ధం, త్యాగం, ధైర్యం చుట్టూ తిరగబోతుందనే సంకేతాలు ఇచ్చారు.పోస్టర్‌లో 'ఫౌజీ' టైటిల్‌ను ఎరుపు రంగులో ప్రత్యేకంగా చూపించారు. చారిత్రక నేపథ్యాన్ని సూచించేలా పాత ముద్రలు, సంఖ్యలు, చేతిరాత తరహా డిజైన్‌లను ఉపయోగించారు. దీంతో సినిమా ఏ కాలంలో సాగుతుందనే ఆసక్తి మరింత పెరిగింది. అయితే కథకు సంబంధించిన పూర్తి వివరాలను చిత్ర బృందం ఇంకా వెల్లడించలేదు.ఈ చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రభాస్‌తో ఆయన చేస్తున్న తొలి సినిమా ఇదే. ఇమాన్వీ, మిథున్ చక్రవర్తి, జయప్రద, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. విడుదల తేదీ పోస్టుకు కొన్ని నిమిషాల్లోనే వేలాది లైక్‌లు, కామెంట్లు వచ్చాయి. ప్రభాస్ కొత్త అవతారం, సినిమా నిర్మాణ స్థాయిపై అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి.

# 'మిస్టర్ మిడిల్ క్లాస్'... రేపే విడుదల

**జులై 17న థియేటర్లలోకి వస్తున్న 'మిస్టర్ మిడిల్ క్లాస్'**

**శ్రీకాంత్, లయ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం**

**వెంకటేశ్వరస్వామి పాత్రలో రాజేంద్ర ప్రసాద్**

**కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కిన సినిమా**

**జి. నాగేశ్వర రెడ్డి దర్శకత్వం**

సీనియర్ హీరో శ్రీకాంత్, ఒకప్పటి ప్రముఖ హీరోయిన్ లయ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిస్టర్ మిడిల్ క్లాస్' చిత్రం రేపే (జులై 17) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో నటకిరీటి రాజేంద్రప్రసాద్ వెంకటేశ్వరస్వామిగా, శ్రీకాంత్ భక్తుడిగా కనిపించనున్నారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు జి. నాగేశ్వర రెడ్డి దర్శకత్వం వహించారు. చాలా కాలం తర్వాత శ్రీకాంత్, లయ జంటగా నటిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.వీరితో పాటు సునీల్, రఘుబాబు, అలీ, వెన్నెల కిశోర్, పృథ్వీ, బాబూ మోహన్ వంటి భారీ తారాగణం ఉండటంతో సినిమాలో కామెడీకి పెద్దపీట వేసినట్టు తెలుస్తోంది. ఒక మధ్యతరగతి కుటుంబం కథకు కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్, భక్తి అంశాలను జోడించి అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందించారు.ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. ఈ చిత్రానికి సాయి కార్తీక్ సంగీతం అందించగా, 'గరుడ వేగ' ఫేమ్ అంజి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. రేపు థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకులను ఏ మేరకు అలరిస్తుందో చూడాలి.




# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అఖిల్.. వీరాభిమాని కోరిక తీర్చిన అక్కినేని హీరో..

హీరో అక్కినేని అఖిల్ తన అభిమానుల పట్ల ఉన్న ప్రేమను, గౌరవాన్ని మరోసారి చాటుకున్నారు. సోషల్ మీడియాలో 'అయ్యగారే నెంబర్ వన్' అనే నినాదంతో సుపరిచితుడైన గుంటూరుకు చెందిన వీరాభిమాని నాగరాజును వ్యక్తిగతంగా కలుసుకుని, గతంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న భావోద్వేగ క్షణాలకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.ఇటీవల విడుదలైన 'లెనిన్' సినిమా సమయంలో నాగరాజు థియేటర్ల వద్ద చేసిన సందడి అందరి దృష్టినీ ఆకర్షించింది. అఖిల్ కటౌట్‌కు పాలాభిషేకం చేయడం, కొబ్బరికాయలు కొట్టడం, పూజలు నిర్వహించడం వంటి వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ వీడియోలు అఖిల్ వద్దకు చేరడంతో ఆయన స్పందించి అవకాశం దొరికినప్పుడు నాగరాజును తప్పకుండా కలుస్తానని హామీ ఇచ్చారు.ఆ మాటకు కట్టుబడి, అఖిల్ నిన్న నాగరాజును తన వద్దకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. తన అభిమాన హీరోను ప్రత్యక్షంగా చూడగానే నాగరాజు ఆనందంతో ఉప్పొంగిపోయాడు. వెంటనే అఖిల్ కాళ్లపై పడబోగా, హీరో అతన్ని వారించి ప్రేమగా ఆలింగనం చేసుకున్నారు. ఈ అనూహ్య పరిణామంతో నాగరాజు కన్నీళ్లు పెట్టుకుని, "ఈ జన్మకు ఇది చాలు అన్నా" అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. గుంటూరులో రోడ్డు పక్కన పండ్ల వ్యాపారం చేసుకుని జీవించే నాగరాజు, కేవలం అఖిల్ సినిమా విడుదల సమయంలోనే తన అభిమానాన్ని చాటుకుంటాడు. సోషల్ మీడియాలో వచ్చిన పాప్యులారిటీని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోకుండా, ఇతర



హీరోల అభిమానులతో వివాదాలకు దూరంగా ఉండటం అతని వ్యక్తిత్వానికి నిదర్శనం. ఈ ఎమోషనల్ మీటింగ్‌కు సంబంధించిన వీడియోను అన్నపూర్ణ స్టూడియోస్ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పంచుకోగా, అది క్షణాల్లో వైరల్‌గా మారింది. స్టార్‌డమ్ ఉన్నప్పటికీ అభిమానికి ఇంతటి గౌరవం ఇవ్వడంపై నెటిజన్లు, సినీ ప్రియులు అఖిల్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ సంఘటనతో అఖిల్ తన అభిమానుల మనసుల్లో మరింత ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.



# డబ్బుల కోసమే సినిమాల్లోకి వచ్చా.. ఒకప్పుడు కూలీ పని కూడా చేశా: విజయ్ సేతుపతి

**చిన్నప్పుడు తన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేదన్న విజయ్ సేతుపతి**

**అప్పులవాళ్లు ఇంటిపైకి గొడవకు వచ్చేవారని వెల్లడి**

**సినిమాల్లోకి రాకముందు ఎన్నో పనులు చేసిన సేతుపతి**

సినిమా పరిశ్రమలో ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా, కేవలం తన అద్భుత నటనతో 'మక్కల్ సెల్వన్' (ప్రజల నటుడు)గా ఎదిగిన విజయ్ సేతుపతి.. తమిళ, తెలుగు ప్రేక్షకులలో సంపాదించుకున్న గుర్తింపు ప్రత్యేకమైనది. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో ఆయన తన చిన్ననాటి కష్టాలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి పంచుకున్న విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి."చిన్నప్పుడు మా కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేది. మా నాన్న మా కోసమే చాలా అప్పులు చేశారు. అవి తీర్చలేక సతమతమయ్యేవాళ్లం. కొన్నిసార్లు అప్పులవాళ్లు మా ఇంటిపైకి గొడవకు వచ్చేవారు. ఆ సమయంలో మా నాన్న ఒంటరిగా బాధపడకూడదని నేను ఎప్పుడూ ఆయన పక్కనే కూర్చునేవాడిని" అని సేతుపతి గుర్తుచేసుకున్నారు. ఎన్ని కష్టాలున్నా ప్రతిరోజు రాత్రి 9.30 గంటలకు నాన్న బుల్లెట్ బండిపై వస్తూ ఫ్రైడ్ రైస్ తెచ్చేవారని, కుటుంబమంతా కలిసి దాన్ని పంచుకుని తినే ఆ క్షణాలు తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలని చెప్పారు. నటుడు అవ్వాలనేది విజయ్ సేతుపతి లక్ష్యం కాదట. కేవలం కుటుంబ బాధ్యతలు, డబ్బుల కోసమే ఆయన రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టారు. సినిమాల్లోకి రాకముందు ఆయన స్కూల్ రోజుల్లో కూలీ పనికి వెళ్లారు. ఆ తర్వాత రిటైల్ స్టోర్‌లో సేల్స్‌మ్యాన్‌గా, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో క్యాషియర్‌గా, ఫోన్ బూత్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆ తర్వాత దుబాయ్ వెళ్లి అక్కడ అకౌంటెంట్‌గానూ ఉద్యోగం చేశారు. దుబాయ్ నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత నాటక రంగానికి చెందినవారితో ఏర్పడిన పరిచయమే విజయ్ సేతుపతి జీవితాన్ని మలుపు తిప్పింది. మొదట్లో సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ.. 'తెన్మేర్కు పరువకాట్రు' చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత 'సూదు కవ్వమ్', 'విక్రమ్ వేద', 'పిజ్జా', 'మహారాజా' వంటి విలక్షణమైన చిత్రాలతో స్టార్ హీరోగా నిలదొక్కుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా నటించిన 'ట్రైన్', 'స్లమ్ డాగ్' సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com